విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | బుధవారం 26 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2


## వరంగల్పై ఫోకస్ పెంచిన సీఎం రేవంత్



**మన వార్త** హైదరాబాద్ : వరంగల్ మహానగరంపై స్పెషల్ ఫోకస్ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హైదరాబాద్ మహానగరంతోపాటు వరంగల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా అన్ని అర్హతలున్న వరంగల్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు తోపాటు, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో వరంగల్ సమగ్రాభివృద్ధి కోసం సమీక్ష నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే వరంగల్‌లో జూన్ 28వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. నగర అభివృద్ధి పనులపై హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించనున్నారు. కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ పరిధిలో చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సమీక్ష చేస్తారు. అలాగే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులతో సమావేశం అవుతారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వరంగల్‌లోనే గడపనున్నారు సీఎం రేవంత్ రెడ్డి. వరంగల్ సమీక్ష సమావేశానికి కావలసిన పూర్తి సమాచారాన్ని సిద్ధం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే ఆదేశించింది. అండర్ డ్రైనేజీ పనులు, ఎంజీఎం హాస్పిటల్ అభివృద్ధి, నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులతోపాటు కూడా పరిధిలో ఉన్న పెండింగ్ పనులపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఉత్తర తెలంగాణ అంతా వరంగల్ వైపు చూసేలా నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## భర్త హత్యకు మూడు మేకలు



మహబూబ్ నగర్ **మన వార్త** : కూతురి ప్రేమకు అడ్డు వస్తున్నాడని కట్టుకున్న భర్తనే హత్య చేయించింది భార్య. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని రాజీవ్ నగర్ కాలనీలో ఈ దారుణం చోటు చేసుకుంది. జూన్ 21న అర్ధరాత్రి జరిగిన మెక్కం చిన్న ఆంజనేయులు హత్య మిస్టరీని ఛేదించారు పోలీసులు. హత్యకు గల కారణాలు తెలుసుకుని నోరెళ్లబెట్టారు. ఇన్‌స్టాగ్రాంలో పరిచయమైన ఓ యువకుడితో కూతురు ప్రేమ వ్యవహారం సాగిస్తుండగా.. వారి పెళ్లికి తండ్రి ఆంజనేయులు ఒప్పుకోలేదు. వద్దన్నా వినకుండా ప్రేమను కొనసాగిస్తుండడంతో కూతురిని మందలించాడు తండ్రి. ఇదే సమయంలో అడ్డుకోబోయిన భార్య భాగ్యలక్ష్మిపై చేయి చేసుకున్నాడు. కూతురి ప్రేమకు అడ్డుతగలడంతోపాటు తనను కొట్టాడని సుఫారీ ఇచ్చి మరీ భార్య.. భర్తను హత్య చేయించిందని పోలీసులు విచారణలో తేల్చారు. మైసమ్మ అనే మహిళకు 3 మేకలను ఇచ్చి భర్త హత్యకు ప్లాన్ చేసింది భాగ్యలక్ష్మి. మద్యం తాగించి మేకల షెడ్డు దగ్గర ఆంజనేయులును పడుకోబెట్టగా కంట్లో కారం చల్లి గొంతుకోసి హత్య చేసింది కాళ్ల మైసమ్మ. ఆమెకు మరో ఇద్దరు సహకరించారు. గుట్టుచప్పుడు కాకుండా అక్కడి నుంచి నిందితులు జారుకున్నారు. ఇందుకు సంబంధించి స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తమదైన స్టైల్‌లో విచారించి.. నిజాలు రాబట్టిన పోలీసులు.. భాగ్యలక్ష్మితో పాటు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.

# మారకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయండి

- వీటికి అలవాటు పడి ప్రాణాలు కోల్పోతున్న వారెందరో
- కోక్‌కు అలవాటు పడిపోతున్న మహిళలు
- దానిని ఒకసారి వాసన చూస్తే ఆకలి నశిస్తుంది
- చాలా గంటల పాటు శక్తివంతంగా వుండేటట్లుగా చేస్తుంది



**డెస్క్ మన వార్త** : ప్రపంచాన్ని మాదక ద్రవ్యాల ముక్తం చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు సహకారాన్ని, చర్యలను బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది 26 జూన్‌న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 7, 1987న చేసిన తీర్మానం 42/112 ద్వారా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. ఈ తీర్మానం 1987 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ నివేదిక ఇతర అంశాల పై మరికొన్ని చర్యల కోసం సిఫార్సు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ది యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యూఎన్ఓడిసి) ఈ రోజున మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ప్రతి ఏటా జూన్26న ప్రపంచ వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను స్వాధీన పర్చుకుని దేశ దేశాల్లో బహిరంగంగా వాటిని తగులబెట్టడం, బహిరంగ సభలు, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం వంటి చర్యలను పెద్ద ఎత్తున ఐరాస ప్రోత్సహిస్తోంది. మాదకద్రవ్యాలు మానసికస్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి. వాటికి బానిసలై ఒక్కసారిగా దూరమైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది. వీటికి అలవాటు పడి ప్రాణాలు కోల్పోతున్న వారెందరో. ఇంతకుముందు ఇరవై అయిదేళ్ల వయస్సులో వ్యసనాలకు లోనైన వారు ఇప్పుడు పదహారేళ్లకే ఈ పదార్థాలను వాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. మత్తు పదార్థాల వాడకం వల్ల మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిని ఎండార్ఫిన్స్ అంటారు. 'మత్తు' ఉంటేనే ఎండార్ఫిన్స్ విడుదలవుతాయి. అవి దొరకని సమయంలో వారు నీరసంగా కనిపిస్తారు. కుటుంబ విలువలు విచ్ఛిన్నం కావడం, కుతూహలం, పిచ్చెక్కిస్తున్న పోటీ, భావోద్వేగ సమస్యలు, నిత్య జీవిత సమస్యల ఒత్తిడులు, చేతిలో డబ్బు బాగా ఆడడం యువకులలో, పెద్దలలో, వృత్తి నిపుణులలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుండడానికి మరికొన్ని కారణాలు. మహిళలు చాలా మంది కోక్‌కు అలవాటు పడిపోతున్నారు. దానిని ఒకసారి వాసన చూస్తే ఆకలి నశిస్తుంది. చాలా గంటల పాటు శక్తివంతంగా వుండేటట్లుగా చేస్తుంది. మహిళలు అనేక సమస్యల నుంచి తప్పించు కోవడానికి కూడా ఒక మార్గంగా మాదక ద్రవ్యాలను ఆశ్రయిస్తున్నారు.

## కండువా మార్చిన నేతలపై చర్యలకు సిద్ధం

**- పార్టీ ఫిరాయింపులు అడ్డుకునేందుకు బీఆర్ఎస్ రెండంచెల వ్యూహం..!**
**- ఒక్కరితో మొదలై ఐదుకు చేరిన ఫిరాయింపులు**



హైదరాబాద్ **మన వార్త** : ఎమ్మెల్యేలు వరుసగా పార్టీని వీడుతుండటంతో గులాబీ దళం అప్రమత్తమౌతుంది. ఇప్పటికే కండువా మార్చిన నేతలపై చర్యలకు సిద్ధమవుతుండటంతో పాటు ఆయా ఎమ్మెల్యేలకు నిరసన తగిలేలా ఆందోళనలకు సిద్ధం అవుతుంది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో మొదలైన ఫిరాయింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. రెండు రోజుల క్రితం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పార్టీని వీడటంతో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య ఐదుకు చేరింది. ఈ ఇద్దరితో పాటు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి గులాబీ కండువా మార్చి అధికార పార్టీ కండువా కప్పుకున్నారు. ఒక్కరితో మొదలైన ఫిరాయింపులు ఐదుకు చేరాయి. ఈ విషయంలో కాంగ్రెస్ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమైంది బీఆర్ఎస్. పార్టీ ఫిరాయింపులపై రాహుల్ గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ నుంచి వేరే పార్టీలకు వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. మీ పార్టీ వీడితే చర్యలకు పట్టుబడుతున్నారు.. ఒక రాష్ట్రానికి ఒక రూల్ ఉంటుంది మరో రాష్ట్రానికి మరో రూల్ ఉంటుందా? అని కాంగ్రెస్‌ను నిలదీసేందుకు సిద్ధమైంది బీఆర్ఎస్. మరోవైపు ఎమ్మెల్యేలు పార్టీ మారిన నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌ఛార్జ్‌ను నియమించడంతో పాటు క్యాడర్ చేజారకుండా కసరత్తు చేస్తోంది. పార్టీలో కమిటీలు వేయాలని నిర్ణయించింది. మరోవైపు న్యాయపోరాటానికి సైతం సిద్ధమవుతోంది.

## జూబ్లీహిల్స్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్ **మన వార్త** : జూబ్లీహిల్స్ జర్నలిస్టు కాలనీలోని బిల్డింగ్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. భవన యజమానులు నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్‌లో స్టోర్ రూమ్ ఏర్పాటు చేయడంతో ప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో భవనంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీలో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. భవనం అంతా పొగ కమ్ముకోవడంతో ఉద్యోగులంతా బయటకు పరుగులు తీయగా పలువురు అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఈ సందర్భంగా ఫిలింనగర్ ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం..''ఇవాళ(మంగళవారం) మధ్యాహ్నం 01:30గంటల సమయంలో జర్నలిస్ట్ కాలనీలోని బిల్డింగ్‌లో అగ్నిప్రమాదం జరిగినట్లు ఫోన్ వచ్చింది. సమాచారం అందుకున్న ఐదు నిమిషాల్లోనే ఘటనా స్థలికి చేరుకున్నాం. ప్రమాదానికి గురైన 16అంతస్తుల భవనంలో మొదటి 6అంతస్తులు పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారు. నాలుగో ఫ్లోర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. 10, 11అంతస్తుల్లో రెనోవేషన్ పనులు జరుగుతున్నాయి. దానికి సంబంధించిన మెటీరియల్, ఫర్నిచర్ వేస్టేజ్ యజమానులు 4వ ఫ్లోర్‌లో ఉంచారు. ప్రమాదవశాత్తూ షార్ట్ సర్క్యూట్ జరిగి వేస్టేజీకి మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తీసుకువచ్చాం. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. అగ్ని ప్రమాదం సంబంధించిన వెంటనే ఉద్యోగులంతా బయటకు వచ్చేయడంతో ప్రాణనష్టం తప్పింది అని వెల్లడించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఐదురోజులు భారీ వర్షాలు.. హెచ్చరించిన ఐఎండీ



హైదరాబాద్ మన వార్త : తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లోకి వానలు కురుస్తాయని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని తెలిపింది. బుధవారం నుంచి గురువారం వరకు నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో వర్షాలు పడుతాయని పేర్కొంది. ఇక గురువారం నుంచి శుక్రవారం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని వివరించింది.

## అందుబాటులో ఉండాలి సేవలందించాలి..



**వేములవాడ, జూన్ 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వైద్యులు అందుబాటులో ఉండాలని, రోగులకు సేవలందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట సీహెచ్ సీ, రికార్డ్స్ ను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని మందులు అందించే గది, రక్త పరీక్షల చేసే ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూం ను, ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న అదనపు బెడ్స్ గదిని పరిశీలించారు. దవాఖాన లో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, జనరల్ వార్డ్ గది కిటికీలకు మస్కిటో నెట్ ఏర్పాటు చేయించాలని జనరేటర్ వినియోగంలోకి తీసుకురావాలని, ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న అదనపు బెడ్స్ గది పనులను వేగంగా పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని సీహెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ బాబుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారుఅనంతరం కలెక్టర్ మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇక్కడ డాక్టర్లు రఘు, ప్రదీప్, సీహెచ్ సీ ఇంఛార్జి డాక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలభిషేకం



**చందుర్తి మండల్, జూన్ బీ25 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు జడ్పీటీసీ నాగం కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పాలభిషేకం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చిన ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ బిల్లును క్యాబినెట్లో ఆమోదం తెలపడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, పులి సత్యం , దారం రామచంద్రం, గుట్ట ప్రభాకర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత వాటర్ ప్లాంట్ అందించిన డాక్టర్ వికాస్ రావు




**చందుర్తి మండల్, జూన్ 25 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గత సంవత్సరం క్రితం ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమేనేని వికాస్ రావు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తుల అడగగానే విద్యార్థులకు ఉచిత వాటర్ ప్లాంట్ ను అందజేశారు మల్యాలకు వచ్చినప్పుడు విద్యార్థులు మాకు మినరల్ వాటర్ ప్లాంట్ కావాలి సార్ అనడంతోనే సరే మీ ఊరికి నేను నీ పాఠశాలకు తప్పనిసరిగా మినరల్ వాటర్ ప్లాంట్ ను అంద చేస్తా అని ఇచ్చాడు మళ్లీ వారం లోపు మల్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను అందజేశాడు వారికి విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు ప్రస్తుతం విద్యార్థి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం ఇట్టి నీటిని వినియోగించుకుంటున్నారు.

## గుండెపోటుతో ప్రముఖ సీడ్ వ్యాపారి మృతి



**శంకరపట్నం,జూన్ 25(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామానికి చెందిన ప్రముఖ సీడ్ వ్యాపారి కరివేద సదాశివరెడ్డి(80) మంగళవారం ఉదయం హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..గత వారం రోజులుగా హైదరాబాదులోని తన బంధువుల వద్ద ఉంటున్న సదాశివరెడ్డికి మంగళవారం వేకువజామున ఒక్కసారిగా చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. కాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తన స్వగ్రామం చింతగుట్టలో మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా విత్తన వ్యాపారవేత్తగా రైతుల వద్ద మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. మండల వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన మృతి పట్ల గ్రామస్తులు కన్నీటి పర్యాంతమయ్యారు.

## ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉద్రిక్తత..

**జమ్మికుంట, జూన్ 25( మన వార్త ప్రతినిధి)**



చెల్పూరు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గత కొన్ని రోజుల నుండి టిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల మధ్య బాధలు కొనసాగుతున్నాయి. టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ అవినీతిపరుడని ఆరోపణలు చేస్తూ దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని చెప్పారు. దీనికి స్పందించిన కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొదితల ప్రణవ్ అక్రమాలకు, బెదిరింపులకు కౌశిక్ రెడ్డి అద్యుడని ,మచ్చలేని మనిషి మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వాక్యాలు చేస్తూ రాజకీయ అలబ్ది కోసం రాద్ధాంతం చేస్తున్నాడని కౌశిక్ రెడ్డి అక్రమాలచిట్ట తన వద్ద ఉందని ఆధారాలతో చెల్పూర్ ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు చర్చకు రావాలని ప్రణవ్ కౌశిక్ రెడ్డి కి సవాల్ విసిరారు. సవాల్ స్వీకరించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆంజనేయ స్వామి దేవాలయానికి వస్తానని ప్రతి సవాల్ విసిరారు. దీనితో హుజూరాబాద్ నియోజకవర్గంలోని చెల్లూరు ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకొనగా దేవాలయం వద్ద ఉదృత వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏ సిపి శ్రీనివాస్ జీ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ తరుణంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వినవంక ఇంటి వద్ద, సింగపూర్ లోని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఇంచార్జి ప్రణవ్ ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.

## మహిళలు మౌనం వీడండి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి..



**వేములవాడ, జూన్ 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
గడిచిన ఆరు నెలలో వ్యవధిలో 24 కేసులు, 18 పెట్టి కేసులు నమోదు చేసి పోకిరీల పట్ల సింహస్వాప్నంల నిలిస్తున్న జిల్లా షీ టీమ్. జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్లి2024 సంవత్సరంలో గడిచిన ఆరు నెలల వ్యవధిలో జిల్లాలో మహిళలను వేధిస్తున్న వారిపై 24 కేసులు,మహిళలను ఈవ్ టీజింగ్ చేస్తున్న వారిపై 18 పెట్టి కేసులు నమోదు చేసి జిల్లాలో ఉన్న మహిళల,విద్యార్థినిల పట్ల జిల్లా షీ టీమ్ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ గారు మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో,మహిళలు పని చేస్తున్న ప్రదేశాల్లో,బస్టాండ్ ప్రాంతల్లో మహిళలకు, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ లపై 360 అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళలపై జరుగు నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు



**వేములవాడ జూన్ 25 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)**
పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేనికింది అశోక్ మరియు భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులు భవన నిర్మాణ కమిటీ సభ్యులు మరియు అభ్యుదయ సంఘ అధ్యక్షులు అందరూ కలిసి వెళ్లి భవన నిర్మాణానికి జరుగుతున్న పనులను పర్యవేక్షించడం జరిగింది త్వరలోనే స్లాబ్ వేయడం జరుగుతుంది. పట్టణ ఆర్యవైశ్య సోదరులందరూ దీనిని గమనించి ఇప్పటివరకు చందాలు రాయని సభ్యులు ఆర్థికంగా సహాయపడగలరని మరియు ఇంతకుముందే చందా రూపకంగా సహకరించినటువంటి సభ్యులందరూ మీరు వ్రాసిన చందాలు చెల్లించగలరని పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు భవన నిర్మాణ కమిటీ నుంచి మీకు విజ్ఞప్తి చేస్తున్నాం, ఇది మన అందరిదీ అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని కోరుకుంటున్నాం,ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త అనిల్,కోశాధికారి కటుకుం సత్యనారాయణ, భవన నిర్మాణ కమిటీ కోశాధికారి మోటూర్ శ్రీనివాస్, రాజరాజేశ్వర అభ్యుదయ సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకన్న, శ్రీ గణేష్ అభ్యుదయ సంఘం అధ్యక్షులు తనుగుల కిషన్, శివ సాయి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు ఎర్రవెల్లి శేఖర్, నగరేశ్వర అభ్యుదయ సంఘం అధ్యక్షులు రాచకొండ ప్రసాద్ , శ్రీ వేణుగోపాలస్వామి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు దైత సతీష్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, శ్రీకాళహస్తి వాసవి నిత్య అన్న సత్రం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం సలహాదారులు బాశెట్టి రాజేందర్, మోటురి శ్రీనివాస్,ముత్యం కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ కాలేజ్ లో మత్తు పదార్ధాల నిర్మూలన, ఆత్మహత్యలపై అవగాహన సదస్సు



**మంచిర్యాల్ జూన్ 25 (మన వార్త ప్రతినిధి)**
ఈరోజు కాసిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండలంలోని మోడల్ స్కూల్ కాలేజ్ కాసిపేట్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గంజాయి మరియు మత్తు పదార్ధాల నియంత్రణ, సైబర్ క్రైమ్స్ ఆత్మహత్యల పై" అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహి0చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. యువత చెడు వ్యసనాలకు అలవాటు చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చుట్టుపక్కల గాని మీ గ్రామంలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్ధాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్యా మత్తు పదార్థాల సరఫరా, ఉ త్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వారి మీద కేసులు పెట్టడంతోపాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు పెరుగుతుండటంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తల్లిదండ్రుల, పరీక్షలు ముగిసిన తరువాత తమ ఇంటికి వెళ్ళాక చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ప్రస్తుత కాలంలో చిన్న చిన్న విషయాలకే తీవ్ర వత్తిడి లో క్షణిక ఆవేశం లో మనిషి తనను తాను కంట్రోల్ చేసుకోలేక చనిపోవాలని నిర్ణయం తీసుకుంటారు కానీ తర్వాత తన కుటుంబ సభ్యులు ఎంత బాధ పడేది అర్థం చేసుకోలేరు అని అన్నారు. ఎలాంటి సమస్యనైనా దైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితం నాశనం చేసుకోవద్దు అన్నారు. ఇప్పుడు పడినటువంటి ప్రభుత్వ పోలీసు ఉద్యోగాలు సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలని, చట్ట వ్యతిరేకమైన పనులు చేసి కేసులు నమోదు ఐనట్లయితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు రాక ఇబ్బంది పడవలసి వస్తుంది అని సూచించారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి..



**జమ్మికుంట, జూన్ 25( మన వార్త ప్రతినిధి):**
మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేశారు. జమ్మికుంట మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమా ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు కొత్తపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచార నిర్వహించి పాఠశాలకు రాని పిల్లల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులను కలిసి పిల్లలను పాఠశాలకు పంపించమని కోరారు. ప్రభుత్వము విద్యార్థులకు మధ్యాహ్న భోజనము, రెండు జతల దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తూ, నాణ్యమైన విద్యను అందించే ఉపాయునీ,ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేస్తున్నారని చెప్పారు. మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమా, ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్, ఐలయ్య, అవినాష్ , స్వామి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఆరోపణలు మానుకొని అభివృద్ధి కోసం పోటీ పడండి..




**జమ్మికుంట, జూన్ 25( మన వార్త ప్రతినిధి):**
వ్యక్తిగత ఆరోపణలు చేసుకుంటూ అభివృద్ధిని పట్టించుకోకుండా బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని వ్యక్తిగత విమర్శలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధి కోసం పోటీపడి అభివృద్ధి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు శీలం అశోక్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చెప్పి హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన పాడి కౌశిక్ రెడ్డి 1000 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను, మోడల్ సిటీగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను తీర్చి దిద్దుతానూ అని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యాడని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరు గారెంటీలు హుజురాబాద్ నియోజకవర్గం లో ఎంతవరకు అమలయ్యాయో అని ప్రశ్నించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ వాటిపై దృష్టి పెట్టి లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇరు పార్టీల నాయకులు అభివృద్ధి విషయంలో పోటీపడి అభివృద్ధి చేయాలే తప్ప ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే విధంగా వ్యక్తిగత దూషణలకు పోయి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. వ్యక్తిగత దూషణల వల్ల పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవ చేశారు. ఇప్పటికే హుజురాబాద్ నియోజకవర్గం లో అనేకమంది రేషన్ కార్డుల కోసం వృద్దులు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారు. నిరుద్యోగ యువత ఉపాధి కోసం వలసలు వెళ్తున్నారు. స్థానికంగా ఉండే ప్రజలకు ఉపయోగపడే విధంగా పరిశ్రమలను తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ,నిరుద్యోగ సమస్యను తీర్చడానికి పోటీ పడాలని అన్నారు.

## నా సవాల్ ను స్వీకరించి నీ నిజాయితీ కాపాడుకో..

**జూన్ 25(మనవార్త ప్రతినిది )**




హనుమకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఈరోజు ఉదయం 11 గంటలకు చెల్పూర్ లోని హనుమాన్ టెంపుల్ వద్దకు వస్తా అని చెప్పడంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని దాదాపు 200 మంది పోలీసులు వీణవంకలో తన ఇంటి దగ్గర గృహ నిర్బంధం చేసారు కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇంచార్జ్ ప్రణవ్ నా పై చేసిన ఆరోపణలు మరియు అవినీతి గురించి నిరూపించుకోమని వాళ్ళే సవాలు విసురుతారు మళ్ళీ వారే పోలీసులను పంపి అరెస్ట్ చేయించుతారు ఇదేనా కాంగ్రెస్ నేతల తీరు అని మండిపడ్డారు ఆదారం లేని ఆరోపణలు చేయడం సరి కాదు అన్నారు ఇప్పటికైనా సవాల్ కి నేను సిద్ధం మా కార్యకర్తలు నా వెంట రారు నన్ను విడిచి పెట్టండి అని పోలీస్ లతో వాగ్వివాదం చేసారు అయినా వినిపించుకోకపోవడం తో అక్కడే దేవుడి సాక్షిగా తడి బట్టలతో ప్రమాణం చేసారు మీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు నేను సవాల్ చేస్తున్న రేపు 12 గంటలకు కరీంనగర్ లోని అపోలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గరకి వచ్చి నా సవాల్ ని స్వీకరించి పొన్నం నిజాయితీ నిరూపించుకోవాలని లేకపోతే అన్ని స్కామ్ లు చేసినట్లే అక్రమంగా వేల కోట్ల రూపాయలు దోచుకున్నావని ఒప్పుకున్నట్టే అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.

## అబద్దాల ప్రమాణాలు చేయడానికి బుద్ధి వుండాలి..



**జమ్మికుంట, జూన్ 25( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోని చాలామంది దగ్గరికి నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసి మరి అత్యంత శక్తివంతుడైన కొండగట్టు హనుమాన్ దేవుని పై ఒట్టు వేయడానికి బుద్ధి వుందా అని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం లోని సింగాపూర్ లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ చెప్పి చాలామంది వద్ద నుంచి లక్షలు డబ్బులు వసూలు చేశారని దానికి సంబంధించిన వ్యక్తులతో పూర్తి సాక్షాలు మీడియా ముందు ఉంచామన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసి బాధితులకు ఇప్పటివరకు రూపాయి కూడా చెల్లించలేదని అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో విసిరిన సవాల్ కు మేము అన్ని రకాల ఆధారాలతో వచ్చామని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధారాలు ఏవి అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఉనికి కోల్పోతున్నారని, నియోజకవర్గ ప్రజలు తనని నమ్మడం లేదని చివరికి దేవుడు పై ప్రమాణం చేయడానికి కూడా సిద్ధమయ్యారన్నారు. ఇకపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా, ఎంత వాగిన హుజురాబాద్ ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ కూడా పట్టించుకోదని అన్నారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం మాట్లాడకుండా తన స్వప్రయోజనాల కోసమే మాట్లాడుతున్నారని ప్రజలు గ్రహించారని అన్నారు. తప్పు చేసి మరి ఒట్టు వేసి మరింత దిగజారిపోయాడని అన్నారు. ఫ్లై యాష్ విషయంతోపాటు ఆధారాలు లేకుండా మరేదైనా మంత్రిపై అభియోగం మోపితే ఇకపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేసిన వారు తిరిగి డబ్బులు అడిగితే కేసులు పెట్టించడం సిగ్గుచేటు అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఆయన అభివృద్ధి మరిచిపోయి ప్రవర్తించిన ప్రభుత్వం తన బాధ్యతగా హుజురాబాద్ అభివృద్ధి పనుల మీద ఫోకస్ చేస్తుందని అన్నారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం తప్పా ఇలాంటి చిల్లర రాజకీయాల చేస్తున్న వారిపై కాంగ్రెస్ పార్టీ సమయం కేటాయించబోదని స్పష్టం చేశారు. అనంతరం మరికొంతమంది బాధితులు మాట్లాడుతూ తమ వద్ద నుంచి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్న మాట నిజమేనని అన్నారు. ఒక్కో ఉద్యోగానికి మూడు నుంచి నాలుగు లక్షల కూడా డిమాండ్ చేశారని, బాధితుల వద్ద నుంచి సుమారు 40 నుంచి 50 లక్షలు వసూలు చేశారని అన్నారు. అందులో భాగంగా చెల్పూర్ ఆంజనేయస్వామి గుడిలో కూడా తడి బట్టలతో ప్రమాణం చేశామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి నిల్వ చేస్తే చర్యలు తప్పవు...



**శంకరపట్నం,జూన్ 25(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి నిల్వలు చేసిన పెట్రోల్ బంక్ యజమానిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ శివారులో పెట్రోల్ బంకు నిర్మాణం కోసం అక్రమంగా వందల ట్రిప్పుల మట్టి నిల్వలు చేశారు. గతంలో ఉన్న పెట్రోల్ బంకు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఫ్లైఓవర్ నిర్మాణం కింద పెట్రోల్ బంక్ పోతుంది. పెట్రోల్ బంక్ వెనుక స్థలంలో నూతనంగా బంకు నిర్మాణం చేసేందుకు యజమాని మట్టి కుప్పలు పోశారు. ఈ విషయమై తహసిల్దార్ అనుపమను వివరణ కోరగా బంక్ యజమని మట్టి నిల్వల కోసం ఎలాంటి అనుమతి తీసుకోలేదని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా మట్టి నిల్వ చేస్తే బంకు యజమాని పై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటాం



**గజ్వేల్ జూన్ 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్: కాంగ్రెస్ పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు పూర్తిస్థాయిలో పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు. వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఎవరికి అన్యాయం జరగనివ్వబోమని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. గజ్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీస్తామని, నామినేటెడ్ పదవుల్లో అందరికి న్యాయం జరిగేలా చూడడంతో పాటు గజ్వేల్ పరిణామాలపై రిపోర్టును సేకరించి, అధిష్టానానికి నివేధిస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరికీ సమన్యాయం చేస్తామని పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తామన్నారు. నామినేటెడ్ పదవుల్లో అందరికి సమ ప్రాధాన్యత దక్కేలా చూస్తామని, అందిరిని కలుపుకుపోయేలా చర్య తీసుకుంటామని చెప్పారు. అనంతరం మంత్రి కొండా సురేఖతో ఫోన్లో మాట్లాడిన శ్రీకాంత్ రావు, మల్లారెడ్డిలు పార్టీలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రి శ్రీధర్ బాబుగారి దృష్టికి తీసుకెళ్లగా మంత్రీ గారు మాట్లాడుతూ మొదటి నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు అన్ని విధాలుగా అధిష్టానం అండగా ఉంటుందని నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించేలా చూసకుంటామని హామీ ఇచ్చారు. వారితోటిపిసిసి నాయకులు నాయని యాదగిరి, గోపాలరావు, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, ములుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ తీగుల్ గ్రామ తాజామాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, జిల్లా సేల్ అద్యక్షుడు విజయ్ కుమార్, %చీూఖ×% రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ ఛాట్లపల్లి %వఇ ఎజూ౩% నర్సింలు,యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నె కృపానందం, వర్గల్ మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు అనిల్ రెడ్డి,క్యాసారం బాబఫణి కుమార్, బునారీ రాజు, చట్లపాల్లి వేంకటేశ్వర రెడ్డి తదితరులున్నారు. పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గోన్నారు

## సింగరేణి మా అడ్డ బొగ్గు గనులు మా గడ్డ..



**మంచిర్యాల్ జూన్ 25 ( మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలో విస్తరించి ఉన్నటువంటి సింగరేణి సమస్త మా అడ్డా అని బొగ్గు బావులు మా గడ్డ అని టీబీజీకేఎస్ రాష్ట్ర కన్వీనర్ మిరియాల రాజిరెడ్డి పేర్కొన్నారు మంగళవారం స్థానిక టిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కావాలని బొగ్గు బావుల వేలం పాటల విషయంలో ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని మండిపడ్డారు .ఎన్నికల ముందు సింగరేణి కార్మికులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నటువంటి పార్టీలు బొగ్గు బావులను లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విచ్చలవిడిగా ప్రైవేటీకరణకు గేట్లు ఎత్తిందని ఆరోపించారు. సింగరేణికి సంబంధించినటువంటి నాలుగు బ్లాకులను మొత్తంగా ప్రైవేటుకు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు .ఒరిస్సా లోని నైని బ్లాకు సంబంధించి కెసిఆర్ ఏ విధంగా పాల్గొనాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఎం ఎన్ డి ఆర్ ప్రకారంగా పాల్గొన్న విషయాన్ని కాంగ్రెస్ బిజెపిలకు తెలియదా అని ప్రశ్నించారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో సింగరేణిలోని 15కుపైగా భూగర్భంలో మూతపడనున్నాయని తెలిపారు. దీని మూలంగా దాదాపు 15 వేల మంది పైగా కార్మికులు పని లేకుండా ఉ ఒడనున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కొత్త బ్లాక్ ల విషయానికి సంబంధించి ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుందో అర్థం కావడం లేదు అన్నారు సింగరేణి సంబంధించి సత్తుపల్లి కోయగూడెం తో పాటు మందమరి కి సంబంధించి కేకే సిక్స్ శ్రావణ పెల్లి బ్లాగులను సింగరేణికే కేటాయించాలని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన నిర్ణయం తీసుకుంటే తప్పకుండా ఈ బ్లాగులు సింగరేణికి రానున్నాయని తెలిపారు ప్రైవేటు వ్యక్తులు సత్తుపల్లి కోయగూడెం ప్రాజెక్టులు ప్రారంభించలేరని అన్నారు . వన్నార్ సెవెంటీ చట్టాన్ని ఎలా ఉల్లంఘిస్తారని తెలిపారు. అడవి బిడ్డల చట్టాలను ఉల్లంఘించి అక్కడ ప్రైవేటు వ్యక్తులు బొగ్గు బావులు తాగితే ఉద్యమాలు తప్పవని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తిప్పికొట్టాలని అన్నారు. కార్మికుల సంక్షేమం సమస్త అభివృద్ధి కోసం తమ యూనియన్ పోరాడుతుందని పేర్కొన్నారు. ఇటీవల అరవై బొగు బావుల వేలంపాటలకు సంబంధించి సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగులకు గేటు మీటింగ్ ల ద్వారా వివరించనున్నామని తెలిపారు. తమ సంఘం పుట్టిందే కార్మిక హక్కులను కాపాడడం కోసమని తెలిపారు సింగరేణి వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తాము ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పెట్టుబడుదారులకు పెద్దపీట వేసి వారికి లాభం చేకూర్చే బొగ్గు బావుల వేలం పాటలను రద్దు చేసే వరకు సింగరేణిలో కార్మిక వర్గంతో దీర్ఘకాలిక పోరాటాలకు పూనుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు మేడిపల్లి సంపత్ రాజా రమేష్ జె రవీందర్ ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు టొబాకో 8,000 వేల ప్యాకెట్లు పట్టివేత



గజ్వేల్ జూన్ 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)
సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో నాగమల్లి భాస్కర్ కిరాణా షాపులో నాగమల్లి భాస్కర్ తండ్రి నారాయణ అతను తన షాపులో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అంబర్, బ్లూబుల్, అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు దౌల్తాబాద్ పోలీసులు కలసి వెళ్లి షాపులో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు టొబాకో ప్యాకెట్లు విలువ 8,000/- వేల రూపాయల విలువ గలవి పట్టుకున్నారు దౌల్తాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసుల నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగిఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# 'కల్కి..' సినిమా ఓ గొప్ప అనుభూతి...




**మన వార్త** పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ 'మహానటి' వంటి బ్లాక్ బస్టర్ అందించిన దర్శకుడు నాగ్ అశ్విన్ కలయికలో కల్కి 2898 ad అనే భారీ బడ్జెట్ సినిమా రూపొందిన సంగతి తెలిసిందే.ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం టికెట్ల కోసం సోషల్ మీడియాలో ఏ రేంజ్ డిస్కషన్స్ నడుస్తున్నాయో అందరికీ తెలిసిందే. 'వైజయంతి మూవీస్' బ్యానర్ పై అశ్వినీదత్ ఈ చిత్రాన్ని రూ.500 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మించారు.అశ్వినీదత్ కూతుర్లు అయిన ప్రియాంక దత్ , స్వప్న దత్ లు కూడా సహ నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ సినిమా గ్లింప్స్, ట్రైలర్, రిలీజ్ ట్రైలర్.. సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాయి. ఇప్పటికే 'కల్కి 2898 ad' టీం ఇండస్ట్రీలో ఉన్న తమ సన్నిహితులకు స్పెషల్ షో వేయడం జరిగింది. సినిమా చూసిన వారిలో కొంతమంది తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. సినిమాలో 9 రకాల యుద్దాలకి సంబంధించిన ఎపిసోడ్స్ ఉంటాయట. కలియుగంలో ఎలాంటి పరిస్థితులు తలెత్తుతాయి..కల్కి..' ఎలా వస్తాడు? అనే పాయింట్ చుట్టూ కథ తిరుగుతుందట. సినిమాలో విజువల్స్ అద్భుతంగా ఉంటాయట. కథలో భాగంగా వచ్చే బిట్ సాంగ్స్ కూడా గూంజ్ బంప్స్ తెప్పిస్తాయట. ప్రభాస్ డైనమిక్ ప్రెజెన్స్ హైలెట్ అని.. క్లైమాక్స్ లో వచ్చే ఎపిసోడ్స్ సర్ప్రైజింగ్ గా అనిపిస్తాయని అంటున్నారు. మొత్తంగా 'కల్కి..' సినిమా ఓ గొప్ప అనుభూతి అని, అంతకు మించి ఏం చెప్పినా తక్కువే అవుతుందని వారు చెప్పుకొచ్చారు. మరి సినిమా వారు చెప్పిన స్థాయిలో ఉంటుందో లేదో తెలియాల్సి ఉంది.


# సింగరేణి మా అడ్డ బొగ్గు గనులు మా గడ్డ



**–టీ టి జి బి కే ఎస్ రాష్ట్ర కన్వీనర్ మిరియాల రాజిరెడ్డి**


**మంచిర్యాల్ జూన్ 25 ( మన వార్త ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలో విస్తరించి ఉన్నటువంటి సింగరేణి సమస్త మా అడ్డా అని బొగ్గు బావులు మా గడ్డ అని టీబీజీకేఎస్ రాష్ట్ర కన్వీనర్ మిరియాల రాజిరెడ్డి పేర్కొన్నారు మంగళవారం స్థానిక టిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కావాలని బొగ్గు బావుల వేలం పాటల విషయంలో ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని మండిపడ్డారు .ఎన్నికల ముందు సింగరేణి కార్మికులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నటువంటి పార్టీలు బొగ్గు బావులను లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విచ్చలవిడిగా ప్రైవేటీకరణకు గేట్లు ఎత్తిందని ఆరోపించారు. సింగరేణికి సంబంధించినటువంటి నాలుగు బ్లాకులను మొత్తంగా ప్రైవేటుకు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు .ఒరిస్సా లోని నైని బ్లాకు సంబంధించి కెసిఆర్ ఏ విధంగా పాల్గొనాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఎం ఎన్ డి ఆర్ ప్రకారంగా పాల్గొన్న విషయాన్ని కాంగ్రెస్ బిజెపిలకు తెలియదా అని ప్రశ్నించారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో సింగరేణిలోని 15కుపైగా భూగర్భంలో మూతపడనున్నాయని తెలిపారు. దీని మూలంగా దాదాపు 15 వేల మంది పైగా కార్మికులు పని లేకుండా ఉండనున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కొత్త బ్లాక్ ల విషయానికి సంబంధించి ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుందో అర్థం కావడం లేదు అన్నారుతమ సంఘం పుట్టిందే కార్మిక హక్కులను కాపాడడం కోసమని తెలిపారు సింగరేణి వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తాము ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పెట్టుబడుదారులకు పెద్దపీట వేసి వారికి లాభం చేకూర్చే బొగ్గు బావుల వేలం పాటలను రద్దు చేసే వరకు సింగరేణిలో కార్మిక వర్గంతో దీర్ఘకాలిక పోరాటాలకు పూనుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు మేడిపల్లి సంపత్ రాజా రమేష్ జె రవీందర్ ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం



**అమీన్పూర్, జూన్ 25 (మన వార్త ప్రతినిధి):**అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సీలింగ్ భూములలో నిర్మించిన ఇళ్లను నేలమట్టం చేశారు.అక్రమ నిర్మాణాలను ఉపేక్షించమని సీలింగ్ భూములలో నిర్మించిన ప్రతి ఇంటిపైన చట్టపరమైన చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ తెలిపారు అక్రమ నిర్మాణాలపై ఈ డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు.

# నార్కోటెక్ డాగ్స్ ద్వారా గ్రామాలలో పలు ప్రాంతాల్లో తనిఖీలు



**–గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు**

**గజ్వేల్ జూన్ 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ నార్కోటిక్ డాగ్స్ పోలీస్ జాగిలం ద్వారా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గజ్వేల్ పట్టణం సిరిగిరిపల్లి, కోల్గూర్,ప్రజ్ఞాపూర్ పాండవుల చెరువు గజ్వేల్ తదితర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముత్యంరాజు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం గజ్వేల్ పట్టణం, తదితర ప్రాంతాలలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగింది నార్కోటెక్ డాగ్స్ ద్వారా గ్రామాలలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో మరికొన్ని బ్లాక్ స్పాట్స్ లలో త్వరలో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

# టీ20 ప్రపంచ కప్ సెమీస్‌కు అఫ్గాన్..



**మన వార్త** ఒక్క దెబ్బతో రెండు పిట్టలు ఔట్.. అందులోనూ టీ20 ప్రపంచ కప్‌లో ఫేవరేట్ టీముల్లో ఒకటైన ఆస్ట్రేలియాతోపాటు బంగ్లా నిష్క్రమించాయి. సంచలన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్న అఫ్గానిస్థాన్ టీ20 ప్రపంచ కప్ సెమీస్‌కు దూసుకుపోయింది. దీంతో ఆసీస్, బంగ్లాదేశ్ ఇంటిముఖం పట్టాయి. సూపర్–8 గ్రూప్ 1 నుంచి భారత్‌తో పాటు అఫ్గాన్ సగర్వంగా నాకౌట్ స్టేజ్‌కు వెళ్లింది. గురువారం ఉదయం 6 గంటలకు దక్షిణాఫ్రికాతో తొలి సెమీస్‌లో అఫ్గాన్ తలపడనుంది. అదే రోజు రాత్రి 8 గంటలకు భారత్–ఇంగ్లాండ్ జట్ల మధ్య రెండో సెమీస్ జరగనుంది. సూపర్–8లో మూడు జట్ల భవితవ్యం తేల్చే చివరి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. పొట్టి కప్‌లో సంచలన విజయాలు నమోదు చేస్తూ వస్తున్న అఫ్గాన్ ఈసారి కూడా పట్టు వదల్లేదు. లక్ష్యం చిన్నదైనా సరే బంగ్లాను కట్టడి చేసి విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ 115/5 స్కోరు చేసింది. గుర్బాజ్ (43) టాప్ స్కోరర్. అతడితోపాటు ఇబ్రహీం జద్రాన్ (18), రషీద్ ఖాన్ (19ి) విలువైన పరుగులు సాధించారు. అనంతరం లక్ష్య ఛేదనలో బంగ్లాను 17.5 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌట్ చేసింది. వర్షం కారణంగా డక్‌వర్త్‌లూయిస్ పద్ధతి ప్రకారం మ్యాచ్‌ను 19 ఓవర్లకు కుదించారు. టార్గెట్‌ను 114 పరుగులుగా నిర్ణయించారు. అఫ్గాన్ 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ లిటన్ దాస్ (54) చివరి వరకూ క్రీజ్‌లో ఉన్నా తన జట్టును గెలిపించలేకపోయాడు. బంగ్లాదేశ్ నిష్క్రమణ 13 ఓవర్లప్పుడే తేలినా.. అఫ్గాన్ ఆశలకు గండి కొట్టేలా అనిపించింది. అయితే, కెప్టెన్ రషీద్ ఖాన్ (4/23), నవీనుల్ హక్ (4/26), ఫరూఖి (1/15), గుల్బాదిన్ (1/5) కీలక సమయంలో చెలరేగిపోయారు. బంగ్లాను ఒత్తిడికి గురి చేస్తూ వికెట్లు పడగొట్టారు. లిటన్‌తోపాటు సౌమ్యా సర్కార్ (10), తౌహిద్ (14) మినహా ఎవరూ రెండంకెల స్కోరు చేయలేదు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నవీనుల్ హక్ నిలిచాడు. ఈ వరల్డ్ కప్‌లో ఇప్పటికే న్యూజిలాండ్, ఆస్ట్రేలియాను అఫ్గాన్ ఓడించిన సంగతి తెలిసిందే.

# వరల్డ్ క్రికెట్‌లో ఒకే ఒక్కడు?



**మన వార్త** ప్రస్తుతం టీమిండియా కెప్టెన్ గా కొనసాగుతున్న రోహిత్ శర్మ జట్టును ఎంత సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. గత ఏడాది ఇండియా వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ టోర్నీలో ఏకంగా టీమిండియా వరుస విజయాలు సాధిస్తూ ఓటమి ఎరుగని జట్టుగా ప్రస్తానాన్ని కొనసాగించింది.ఇలాగే ఒక్క ఓటమి కూడా లేకుండా ఫైనల్ వరకు దూసుకు వెళ్ళింది. కానీ ఫైనల్ లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. అయితే వరల్డ్ కప్ విజేతగా ఆస్ట్రేలియా నిలిచినప్పటికీ ఇక ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులందరూ కూడా టీమిండియా పోరాట పటమను చూసి అసలు విజేత టీమిండియా అని భావించారు.అయితే ప్రస్తుతం వెస్టిండీస్, యూఎస్ వేదికగా జరుగుతున్న టి20 వరల్డ్ కప్ లో కూడా రోహిత్ శర్మ తన కెప్టెన్సీ తో ఇలాగే అందరిని ఫిదా చేసేస్తూ ఉన్నాడు. ఇక ఈ ప్రపంచకప్ లో కూడా ఒక్క ఓటమి లేకుండా టీమిండియా దూసుకుపోతుంది అని చెప్పాలి. కీలకమైన సూపర్ 8 దశలో కూడా టీమిండియా వరుసగా మూడు విజయాలు సాధించి సెమీఫైనల్ లో అడుగు పెట్టింది. కాగా ఇటీవల ఆస్ట్రేలియా తో జరిగిన మ్యాచ్లో రోహిత్ శర్మ ఎంత కసితీరా కొట్టాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. విధ్వంసం అంటే ఎలా ఉంటుందో చూపించాడు రోహిత్. సిక్సర్లు ఫోర్ లతో చలరేగిపోయాడు అని చెప్పాలి. ఇలా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ లో సిక్సర్ల వర్షం కురిపించిన రోహిత్ శర్మ ఒక అరుదైన రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ టి20 లలో 200 సిక్సర్లు బాదిన ఏకైక క్రికెటర్గా నిలిచాడు రోహిత్ శర్మ. మిగతా ఏ ప్లేయర్ కూడా రోహిత్ శర్మకు దరిదాపుల్లో కూడా లేరు అని చెప్పాలి. 173 సిక్సర్లతో రెండవ స్థానంలో మార్టిన్ గాప్టిల్ ఉన్నాడు. ఆ తర్వాత స్థానంలో బట్లర్ 137, మాక్స్వెల్ 133, పూరన్ 132 సిక్సర్లతో ఇక టి20 ఫార్మాట్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్మెన్ గా టాప్ ఫైవ్ లో ఉన్నారు అని చెప్పాలి. కాగా ఇలా అద్భుతమైన ప్రదర్శన చేస్తూ సెమీఫైనల్ లో అడుగుపెట్టిన టీమిండియా అక్కడ డిపెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్తో తలబడబోతుంది.

# వరల్డ్ కప్‌లో సంచలనం?



**మన వార్త** టి20 వరల్డ్ కప్ లో భాగంగా ప్రతి మ్యాచ్ కూడా ఎంతో ఉత్కంఠ భరితంగా సాగుతూ ప్రేక్షకులందరికీ అదిరిపోయే ఎంటర్టైన్మెంట్ పంచుతుంది అన్న విషయం తెలిసిందే. అదే సమయంలో ప్రేక్షకులందరికీ కూడా అంచనాలను తారుమారు చేస్తుంది. ఎందుకంటే ఎప్పటిలాగానే అద్భుతంగా రానిస్తాయి అనుకున్న ఛాంపియన్ టీమ్స్ ఈ వరల్డ్ కప్ టోర్నీలో చెత్త ప్రదర్శన చేసి నిష్క్రమించాయ్. కాగా ప్రస్తుతం వరల్డ్ కప్ టోర్నీలో కీలకమైన సూపర్ 8 దశ మ్యాచ్ లు జరుగుతున్నాయ్ జరుగుతుంది. ఇక నువ్వా నేనా అన్నట్లుగా అన్ని టీమ్స్ కూడా హోరాహోరీగా పోరాటం సాగిస్తూ ఉన్నాయి అని చెప్పాలి. ఈ క్రమంలోనే సూపర్ 8 దశలో భాగంగా జరుగుతున్న మ్యాచ్ లు కూడా ఎంతో ఉత్కంఠ భరితంగా సాగుతూ ఉండడం గమనార్హం. అమెరికాతో జరిగిన మ్యాచ్లో ఇంగ్లాండ్ బౌలర్ క్రిస్ జోర్డన్ హ్యాట్రిక్ నమోదు చేశాడు అంతేకాకుండా ఒకే ఓవర్ లో నాలుగు వికెట్లు తీసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు అని చెప్పాలి. ఇప్పటికే ఈ వరల్డ్ కప్ టోర్నీలో ఎంతోమంది బౌలర్లు తమ కెరియర్ లోనే అత్యుత్తమ ప్రదర్శన చేస్తూ ఉండగా.. ఇక ఇప్పుడు ఇంగ్లాండ్ బౌలర్ క్రిస్ జోర్డాన్ సైతం ఇలాంటి ప్రదర్శన చేశాడు. నాలుగు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు అని చెప్పాలి. ఇలా అమెరికాతో జరిగిన మ్యాచ్లో 19 ఓవర్ వేసిన క్రిష్ జోర్డాన్ తొలి బంతికి కోరి అండర్సన్ వికెట్ తీసి వెనక్కి పంపాడు ఆ తర్వాత మూడు, నాలుగు, ఐదు బంతుల్లో వరుసగా అలీ ఖాన్, నోతోష్, నేత్రావల్కర్ ను అవుట్ చేశాడు. అంతకు ముందు జరిగిన మ్యాచ్ లోనే ఆఫ్గనిస్తాన్ పై ఇంగ్లాండ్ బౌలర్ కమిన్స్ హ్యాట్రిక్ నమోదు చేయగా.. ఇక ఇప్పుడు తర్వాత మ్యాచ్ లోనే క్రిస్ జోర్డాన్ కూడా ఈ రికార్డును అందుకున్నాడు. ఇక ఇప్పటివరకు ఈ వరల్డ్ కప్ టోర్నీలో మూడు హ్యాట్రిక్ లు నమోదు కావడం గమనార్హం.